# కురిచేడు మండలంలో రైతన్న మీకోసం కార్యక్రమం







**కురిచేడు,మార్చి23.అక్షర టైమ్స్:-** భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా రసాయనక ఎరువులను వాడినట్లయితే రైతుకు పెట్టుబడి ఖర్చు తగ్గడంతో పాటు భూమిలోని పోషకాలను సమర్థవంతంగా వినియోగించుకొని నాణ్యమైన అధిక దిగుబడిని సాధించవచ్చునని మండల వ్యవసాయ అధికారి బి. సంపత్ కుమార్ తెలిపారు. సోమవారం కురిచేడు మండలంలోని వెంగాయపాలెం మరియు పడమర గంగవరం గ్రామాలలో రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా ప్రతి రైతు కుటుంబం దగ్గరకు వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం వారు వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చేందుకు పాటిస్తున్నటువంటి పంచ సూత్రాలైనటువంటి నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, ఫుడ్ ప్రాసెసింగ్, అగ్రిటెక్ మరియు ప్రభుత్వం నుంచి పూర్తి మద్దతు గురించి రైతులకు వివరించడం జరిగింది. అలాగే ఫార్మర్ యాప్ అయినటువంటి ఏపీ ఏఐఎంఎస్ 2.ా గురించి రైతులకు వివరించడం జరిగింది. స్మార్ట్ ఫోన్ ఉన్నటువంటి రైతులకి యాప్ డౌన్లోడ్ చేసి, అందులో ఉన్న ఏఐ అగ్రనమిస్టు ఏ విధంగా ఉపయోగపడుతుందో రైతులకు చూపించడం జరిగింది. అలాగే ప్రకృతి వ్యవసాయం గురించి రైతులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి పి రవికాంత్, గ్రామ వ్యవసాయ సహాయకులు రవీంద్ర, చంద్రకాంత్, వెటర్నరీ అసిస్టెంట్లు మరియు రైతులు పాల్గొనడం జరిగింది.




ప్రకాశం, బాపట్ల, పల్నాడు జిల్లా

# వేసవిలో నీటి, విద్యుత్ సమస్యలు లేకుండా చర్యలు తీసుకోండి

**మంత్రి గొట్టిపాటి రవికుమార్**

**అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలి**

**ఏఆర్టీ భవన నిర్మాణం నాణ్యతతో పూర్తి చేయాలి**

**రూ.3.50 కోట్ల టౌన్ హాల్ నిర్మాణం వేగవంతం చేయాలి**

**అద్దంకి మున్సిపల్ అధికారుల సమీక్షలో మంత్రి గొట్టిపాటి ఆదేశాలు**











**అద్దంకి/ఒంగోలు,మార్చి23.అక్షర టైమ్స్:-(బ్యూరో, షేక్. కరిముల్లా) :** అద్దంకి మున్సిపాలిటీ పరిధిలో వేసవి కాలంలో తాగునీటి ఎద్దడి, విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం అద్దంకి మున్సిపల్ కార్యాలయంలో అభివృద్ధి పనులపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పట్టణంలోని అన్ని వార్డుల్లో సీసీ రోడ్లు, సైడ్ డ్రెయిన్లు సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే "స్వచ్ఛంధ్ర - స్వర్ణాంధ్ర" కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తూ గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. రూ.3.50 కోట్ల వ్యయంతో భవానీ సెంటర్లో నిర్మాణంలో ఉన్న టౌన్ హాల్‌ను పరిశీలించిన మంత్రి, పనుల నాణ్యతతో పాటు వేగంగా పూర్తి చేయాలని సూచించారు.

**రూ.65 లక్షలతో ఏఆర్టీ భవనం నిర్మాణం...**

అద్దంకి సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ సందర్శించి, రోగులకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. వైద్యులతో మాట్లాడి అవసరమైన మౌలిక వసతులపై చర్చించారు. ఆస్పత్రి ప్రాంగణంలో తాత్కాలికంగా నడుస్తున్న ఏఆర్టీ, డయాలసిస్ కేంద్రాలను మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పరిశీలించారు. రూ.65 లక్షల వ్యయంతో నిర్మాణంలో ఉన్న ఏఆర్టీ భవనాన్ని త్వరగా పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు. రోగులకు అవసరమైన సదుపాయాలను తక్షణమే కల్పించాలని మున్సిపల్ కమిషనర్‌కు ఆదేశించారు. అలాగే ఆరోగ్య కేంద్రంలో యుద్ధ ప్రాతిపదికన 10 బాత్రూమ్‌ల నిర్మాణం చేపట్టాలని సూచించారు.

**దివ్యాంగులకు 21 ట్రై స్కూటీలు పంపిణీ...**

అద్దంకి నియోజకవర్గంలో విద్యార్థులకు ఇప్పటికే 10,000కు పైగా సైకిళ్లను ఉచితంగా అందించిన మంత్రి గొట్టిపాటి రవి కుమార్, దివ్యాంగులకు కూడా ట్రై స్కూటీలను పంపిణీ చేస్తూ సహకారం అందిస్తున్నారు. సోమవారం నాడు అద్దంకి మున్సిపల్ కార్యాలయంలో 21 మంది దివ్యాంగులకు ట్రై స్కూటీలను పంపిణీ చేశారు. పెద్ది సినిమా నిర్మాత కిలారు వెంకట సతీష్ ప్రొడక్షన్ హౌస్ అయిన వ్రిద్ధి సినిమాస్ సహకారంతో ఈ ట్రై సైకిళ్లను పంపిణీ చేసినట్లు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పేర్కొన్నారు. ఇప్పటివరకు నియోజకవర్గంలో 196 మందికి ట్రై మోటార్ సైకిళ్లను ఉచితంగా అందించినట్లు మంత్రి వెల్లడించారు. మంచి పనులకు దాతలు ముందుకు వస్తారని ఇటువంటి కార్యక్రమాలు నిరూపిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, లబ్ధిదారులు, కూటమి కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లాలో ఎక్కడా వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్ కొరత లేదు

**జిల్లా జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి**

**వినియోగదారుడు ఎలాంటి ఆందోళన చెందనవసరం లేదు**

**సిలిండర్లు అక్రమంగా నిల్వ చేసిన, కొనుగోలు చేసిన చర్యలు తప్పవు**

**ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలు, ప్రభుత్వ ఆసుపత్రులకు గ్యాస్ కొరత లేకుండా చూడండి**

**అధికారులను ఆదేశించిన జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి**







**ఒంగోలు,మార్చి23.అక్షర టైమ్స్:-(బ్యూరో, షేక్. కరిముల్లా) :** జిల్లా లో ఎక్కడా వంటగ్యాస్, పెట్రోలు, డీజిల్ కొరత లేదని, వినియోగదారులు ఎలాంటి ఆందోళన చెందనవరం లేదని జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి స్పష్టం చేశారు. సోమవారం సాయంత్రం ఒంగోలు కలెక్టరేట్ లోని తన చాంబర్ లో జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, అన్నీ శాఖల అధికారులతో సమావేశమై జిల్లా లో వంటగ్యాస్, పెట్రోలు, డీజిల్ వినియోగం, సరఫరా , తీసుకోవాల్సిన చర్యలు పై సమీక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, మధ్య ప్రాచ్యంలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వంటగ్యాస్, పెట్రోలు, డీజిల్ సరఫరాకు ఆటంకం లేకుండా అవసరమైన అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నాయని తెలిపారు. జిల్లా లో ఎక్కడా వంటగ్యాస్, పెట్రోలు, డీజిల్ కొరత లేదని, వినియోగదారులు ఎలాంటి ఆందోళన చెందనవరం లేదని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు. రెవిన్యూ మరియు పౌర సరఫరా అధికారులు , ఆయిల్ కంపెనీ ప్రతినిధులు మరియు గ్యాస్ ఏజన్సీ డీలర్లుతో నిరంతరం పర్యవేక్షణ చేస్తూ వినియోగదారులకు అవసరమైన వంట గ్యాస్, డీజిల్, పెట్రోలు నిల్వలు అందుబాటులో ఉంచే విధంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో నిరంతరం పర్యవేక్షిస్తూ సిలిండర్లు అక్రమంగా నిల్వ చేసిన, కొనుగోలు చేసినా చర్యలు చేపట్టాలని జాయింట్ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలు, ప్రభుత్వ ఆసుపత్రులుకు గ్యాస్ కొరత లేకుండా సంబంధిత అధికారులు పౌర సరఫరా శాఖ అధికారులతో సమన్వయమ చేసుకోవాలని, రోజు వారీ ఎంత డిమాండ్ ఉంది, ఎంత సరఫరా అవుతున్నది, రానున్న వారం రోజుల్లో ఎంత అవసరం ఉంది తదితర వివరాలతో సమగ్ర నివేదిక తాయారు చేయాలని జాయింట్ కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. అలాగే పరిశ్రమల, వ్యవసాయ దాని అనుబంధ రంగాల నిర్వహణకు రోజువారీ డీజిల్ ఎంత అవసరం ఉంది, ఎంత సరఫరా అవుతున్నది తదితర వివరాలతో సమగ్ర నివేదిక రూపొందించాలని జాయింట్ కలెక్టర్ పరిశ్రమల శాఖ అధికారులను ఆదేశించారు. గ్యాస్ కొరతపై సోషల్ మీడియాలో వచ్చే ఎలాంటి వదంతులు నమ్మవద్దని, నిబంధనల ప్రకారం బుకింగ్ చేసుకుంటే డోర్ డెలివరీ కొనసాగుతుందని జాయింట్ కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. జిల్లాలో గృహ అవసరాలకు సంబంధించి గ్యాస్ కొరత లేదని, వినియోగదారులు ఎలాంటి ఆందోళన చెందనవరం లేదని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డిఎస్ఓ పద్మశ్రీ,, జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, డిపిఓ వెంకటేశ్వర రావు, డిటిసి సుశీల, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. వెంకటేశ్వర రావు, డ్వామా పిడి జోసెఫ్ కుమార్, డిఎస్ఓ పద్మశ్రీ, బిసి వెల్ఫేర్ అధికారి నిర్మలా జ్యోతి, ఇరిగేషన్ ఎస్ ఈ వరలక్ష్మి, ఆర్ టి సి ఆర్ఎం సత్యనారాయణ, డిఈఓ రేణుక, వ్యవసాయ శాఖ, పశు సంవర్ధక శాఖ, మత్స్య శాఖ జాయింట్ డైరెక్టర్లు శ్రీనివాస రావు, శ్రియా వెంకటేశ్వర రావు, శ్రీనివాస రావు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ క్లినిక్ ల ద్వారా వచ్చే అర్జీలను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలి

**జిల్లా జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి**








**ఒంగోలు,మార్చి23.అక్షర టైమ్స్:-** "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" లో అందిన అర్జీలకు నాణ్యతతో సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ద చూపాలని జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. ఒంగోలు కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాల్ లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్), రెవెన్యూ క్లినిక్ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు శ్రీధర్ రెడ్డి, మాధురి, విజయజ్యోతి, డిపిఓ వెంకటేశ్వర రావు లతో కలిసి పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ద చూపాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కార వేదిక మరియు రెవెన్యూ క్లినిక్ ల ద్వారా వచ్చే అర్జీలను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి అర్జీదారులు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా నాణ్యమైన పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. పరిష్కరించలేని సమస్యను ఎందుకు పరిష్కరించలేకపోతున్నారో అర్జీదారులకు సవివరంగా వివరించాలన్నారు. ప్రజా సమస్య పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను బియాండ్ యస్.యల్.ఏ పోకుండా చూడాలని అధికారులకు సూచించారు. సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో మొత్తం 278 వినతులు రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మహనీయుల స్మృతికి ఘన నివాళులు




**దర్శి,మార్చి23. అక్షర టైమ్స్:-** దేశ స్వాతంత్ర్యం కోసం అలుపెరగని పోరాటం చేసి, చిన్న వయసులోనే ఉరికొయ్యను ముద్దాడిన మహనీయులు సుఖ్వ్, రాజ్గురు, భగత్ సింగ్ ల వర్ధంతి నేడు వారి పోరాటాలు , బలిదానాలు చేసిన వారిని స్మరించుకుంటూ.. ఆ మహనీయుల స్మృతికి దర్శి నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి నివాళులు అర్పించినారు.

# ఘనంగా దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి వేడుకలు



**దర్శి,మార్చి23.అక్షర టైమ్స్:-** ప్రముఖ సంఘ సంస్కర్త, శెట్టిబలిజ జాతిపిత దొమ్మేటి వెంకటరెడ్డి గారి జయంతి సందర్భంగా ఆయన స్మృతికి దర్శి నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఘననివాళులు అర్పించినారు. శెట్టిబలిజ సమాజానికి విద్య, ఐక్యత, గౌరవం తీసుకువచ్చిన గొప్ప సామాజిక సంస్కర్తగా ఆయన గుర్తింపు పొందారు. శెట్టిబలిజ సంక్షేమ సంఘాన్ని స్థాపించి వారి అభ్యున్నతికి విశేషంగా కృషిచేశారు. ఆయన జయంతిని ప్రజా ప్రభుత్వం రాష్ట్ర వేడుకగా నిర్వహిస్తోంది. బడుగు, బలహీనవర్గాల అభివృద్ధికి నిరంతరం కృషిచేసిన దొమ్మేటి వెంకటరెడ్డి గారి సేవలను ఈ సందర్భంగా స్మరించు కుందాం అని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు.

# నేషనల్ డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ సమిట్ - 2026 కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ పి. రాజాబాబు






**ఒంగోలు,మార్చి23.అక్షర టైమ్స్:-** డిఎంఎఫ్ నిధులను సమర్ధవంతంగా వినియోగించాలన్న అంశం పై న్యూ ఢిల్లీ లోని స్కోప్ కన్వెన్షన్ సెంటర్లో ఈ నెల 23, 24 తేదీ లలో రెండు రోజుల పాటు జరుగుచున్న నేషనల్ డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ సమిట్ -2026 కు ప్రకాశం జిల్లా కలెక్టర్ పి రాజాబాబు పాల్గొన్నారు. ఈ వర్క్ షాప్ ను కేంద్ర గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి, ప్రారంభించగా, కేంద్ర గనుల శాఖ కార్యదర్శి పీయూష్ గోయల్ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ, డిఎంఎఫ్ నిధులను సంబంధిత గనుల నుండి 25 కిలో మీటర్ల పరిధి లోపు ఖర్చు చేయాలన్న నిబంధనలో ఎటువంటి రాజీ లేదని, ఈ అంశం పై ప్రధాని మంత్రి కూడా దీనిపై ఎటువంటి రాజీ అవసరం లేదని తెలిపారన్నారు. జిల్లా కలెక్టర్ పి రాజాబాబు మాట్లాడుతూ, జిల్లాలో పర్యావరణ అభివృద్ధి కొరకు డిఎంఎఫ్ నిధులతో రెండు చోట్ల డిఎంఎఫ్ వనాలకు మియావకీ విధానంలో 3.5 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు వివరించారు. చీమకుర్తి దగ్గర ఒంగోలు - పొదిలి రోడ్డు డైవర్షన్ కొరకు డిఎంఎఫ్ నిధులతో పాటు, ఇతర నిధుల ఆవశ్యకత అవసరమని వివరించారు. ఈ వర్క్ షాప్ లో దేశంలోని 100 జిల్లాల కలెక్టర్లు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల గనుల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు. కలెక్టర్ వెంట జిల్లా గనుల శాఖ ఉప సంచాలకులు రాజశేఖర్ పాల్గొన్నారు.

